శ్రీదేవి ఆర్ట్ పిక్చర్స్

పల్లెసీమ

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం   నిర్మాతలు

పి.చంద్రశేఖర రెడ్డి B.A.   పి.బలరామ రెడ్డి

సంగీతం : కె.వి.మహదేవన్   యస్.పరంధామ రెడ్డి B.A.B.L.



నటీనటులు

రంగనాథ్	జయసుధ
శ్రీధర్	సత్యప్రియ B. A.
శరత్ బాబు	అపర్ణ
గుమ్మడి	రాధికాకిరణ్
ప్రభాకరరెడ్డి	గిరిజారాణి
అల్లు రామలింగయ్య	లక్ష్మికాంతమ్మ
చిక్కాలవేణి	మద్దూరి విజయలక్ష్మి
వల్లం నరసింహారావు	బేబి వరలక్ష్మి

అతిథి నటులు :

శ్రీమతి జమున, చంద్రమోహన్

కె. విజయ మరియు పద్మనాభం

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :

పి. చంద్రశేఖరరెడ్డి B. A.,

నిర్మాతలు :

పి. బలరామరెడ్డి యస్. పరంధామరెడ్డి B.A., B.L.

అన్నపూర్ణా ఫిలింస్

★ పాటలు ★

పాట 1

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, బృందం

పల్లవి : అమ్మా నాన్న లేని దేవుడు – మన అందర్ని సృష్టించాడు
అనాధ లెన్నడు కాము మనం అం
దేవుని కిక్కడ వారసులం ॥అమ్మా॥
పుట్టిన వాళ్ళకు తల్లి తండ్రి తప్పక వుంటారు
తెలిసి కొందరు తెలియక కొందరు అనాధలవుతారు
ఎవ్వరు కాదన్నా ఎవరూ లేరన్నా – ఈ
సమాజమే మన తండ్రి భూదేవే మా చల్లని తల్లి ॥అమ్మా॥
పెద్దవాళ్ళ నీతిపేరున వేసిన ఉచ్చులకు
పిరికివాళ్ల ప్రేమపేరిట చేసిన తప్పులకు
పిల్లలమయినాము గాలికి పెరిగాము
ఈ దండన మాకెందుకని ఎదురుతిరిగి నేడడిగాము ॥అమ్మా॥
లేమి కొందరిని బలిచేసింది అసహాయులుగా
కలిమి కొందరిని వెలివేసింది అనామకులుగా
మిగిలినాము మనమందరం భారతపౌరులుగా
వెలుగుతాము మనం మునుముందు భాగ్యజ్యోతులుగా ॥అమ్మా॥

పాట 2

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల

హలో....హలో....హలోలో
హలో మాష్టరు గారండీ – కాస్త అల్లరి చేస్తానాగండీ
సరదాగుంటే వుండండి ఒంటికి
సరిపోదంటే దయచేయండి ॥హలో॥
చిన్న పిల్లలకు నేర్పిస్తారు ఎబిసిడిలు
కన్నెపిల్లకు రప్పిస్తారు ఏవో భావాలు
ఆ కన్నులు చెప్పే బాసలు ఆ మనసునకు వున్న వూసులు
చదవలేరు చదివారెందుకు బి.ఏ., యం.ఏలు ॥హలో॥

ఏమండోయ్ పంతులుగారు ఎక్కడికిలా వెళుతున్నారు
బడిలోకా గుడిలోకా - పడుచుపిల్ల ఒడిలోకా
బడిలోకై తే జీతం - గుడిలోకై తే పుణ్యం
ఒడిలోకై తే....అయ్యో పాపం....అయ్యో పాపం ॥హలో॥
పుస్తకాలలో ఉండవండీ ప్రేమపాఠాలు
పొంగే వయసున చల్లకండి నీతుల చన్నీళ్లు
ఏ మగాడికైనా తప్పదు ఆ దినాన మీకు చిక్కదు
ఆడా మగకు జోడీ నేడేం కొత్తది కాదు - ॥హలో॥

పాట 3

రచన : మోదుకూరి జాన్సన్
పాడినవారు : పి. సుశీల

వీణతో నా గొంతు - కలిపి పాడే వేళ
ఎవరో నా గొంతు మీటుతున్నారు
తీగలా నన్ను చుట్టి లాగుతున్నారు ॥వీణతో॥
మనసు వీణగ మలచి - మమతలు తీగలు చేసి
చిన్ననాటి కలలన్నీ - పలవరించు వేళ
ఎవ్వరో నా పెదవి తాకుతున్నారు
ఏవేవో వూసులు చెబుతున్నారు ॥వీణతో॥
నిన్న పాడిన పాట - నేడు పాడగ లేక
చిన్నబోయిన మనసు - చీకాకు పడువేళ
ఎవ్వరో కనులలో కదులుతున్నారు
నిలువెల్ల రాగాలు నింపుతున్నారు ॥వీణతో॥
పదిమందిలో మనసు - విప్పలేక పోయినా
కోటికోర్కెల వీణ - కొయ్యబారిపోయినా
కాలమే రాగాలు పాడుతుందిలే
అనురాగాలే దూరాలు కలుపుతాయిలే ॥వీణతో॥

పాట 4

రచన : అప్పలాచార్య
పాడినవారు : ఎం. రమేష్, రఘురాం బృందం

భజన చేసుకుందాం - సద్గురు భజన చేసుకుందాం
బాధ తీర్చుకుందాం - గురు విద్య నేర్చుకుందాం ॥భజన॥

సత్తూ చిత్తూ తెలియగ చూపి-మదిలో చీకటి బాపే చిన్మయ గురుని
భజన చేసుకొందాం - సద్గురు భజన చేసుకొందాం
కూటిలో పప్పు - పప్పులో ఉప్పు
తీసి చూపుతాము - విడదీసి చూపుతాము
మసాల గారెలు - నమిలి మింగి తీసి చూపగలము
మరల తీసి చూపగలము - ఇసుకలోన నూనెను తీస్తాము
నీటితోటి దీపము పెడతాము - గాలిలోన మేడలు కడతామ్
కుందేటికి కొమ్ములు మొలిపిస్తామ్ ॥భజన॥
ఎక్కడ నున్న నిధి నిక్షేపా లిక్కడ తెలియునురా
శిష్యా ఇక్కడ తెలియునురా
ఎక్కడెక్కడి మాయామర్మము ఎట్లా తెలుసునురా
నీకెట్టా తెలుసునురా - మఠమువేసి యమ హఠము చేసి
పులిని పట్టి తెగ పురము వేసి
ఎలుక తోకతో యజ్ఞము చేశాన్‌రా - ఒరే శిష్యా.... ॥భజన॥
దయతలచి ఆ విద్యను నేర్పితే-నేను ధనవంతుడనౌతాను గురుడా
ధనము నీకు కావాలంటే-నువ్వు దానము చేస్తావా శిష్యా
నీకున్నదంతా ధర్మము చేస్తావా శిష్యా
ఆహా ధర్మమేమిటి- నా కర్మం సరిచేస్తే మొత్తం ఇస్తాను గురుడా
అవసరమైతే ప్రాణమైన ఇస్తాను గురుడా
ఆ కొమ్ము చెంబు తీసి ఆమెకివ్వు - గోవింద
ఈ వెండి పళ్లెం తీసి ఈమెకివ్వు - గోవింద
నీ రిస్టువాచ్ తీసి అతనికివ్వు - గోవిందా
ఆ డబ్బంతా తీసి దక్షిణివ్వు - అందరికీ ఇవ్వు ఇవ్వు ఇవ్వు
శ్రీమద్రావణ గోవిందా, గోవిందా ॥

పాట 5 రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

మా ఊరికీ వెలుగొచ్చింది - మంచికి కొండంత బలమొచ్చింది
తిరగబడే యువతరం దెబ్బతో-దొరతనం అదిరి చచ్చింది ॥మా ఊరికీ॥
నీతికి పెన్నిధి సీతమ్మ, స్త్రీ - జాతికి ప్రతినిధి ఆ యమ్మ

ఆ రమణిని చెఱగొన్న రావణుడేమాయె - రాముని చేతిలో హతుడై పోయె
ఆ రావణుని ఆఖరిరోజే - ఈ రోజే తిరిగొచ్చింది ॥మా ఊరికీ॥
పదుగురు తాగే యమున నీటిలో - పచ్చి విషం కక్కే కాళీయుడు
ప్రజల గోడు విని ఆ కాళీయుని
పడగలు పడద్రొక్కే శ్రీకృష్ణుడు .... తాం తకిట కిటతాం తై
ఆనంద కిశోరుడు కంసుని గూల్చిన-నాటిరోజు నేడొచ్చిన ॥మా ఊరికీ॥
మాయదారి మారీచులు దగా పాచికల శకునులు
కామం బలిసిన కీచకులు నరకాసురులు భస్మాసురులు
రకరకాల నామాలతో వింత వింత వేషాలతో
తరతరాలుగా వున్నారు దురంతాలు చేస్తున్నారు
ఆ దురహంకారుల తుదముట్టించే సరికొత్తదనం వచ్చింది ॥మా ఊరికీ॥

పాట 6 రచన : జాలాది పాడినవారు : పి. సుశీల

సూరట్టుకు జారతాది, సితుక్కు సితుక్కు వానచుక్క
గుండెల్నె కుదిపేత్తాది - గతుక్కు గతుక్కు ఏందేలక్కా
కిటికీలో ఏదో మెరిసి ఇటుగంటా రమ్మంటాదీ
తొంగి చూడబోతే జల్లూ వొల్లంతా తడిమేత్తాదీ
తడిసిపోయానా రేతిరి, ఆడి జిమ్మడిపోనూ-
కుదిపి చుట్టేశాడమ్మా గాలి సచ్చినోడు - గాలి వానగాడు ॥సూర॥
పొగసూరిన ఆకాశంలో - పోకిరోడు మెరిశాడూ
వూరవతల నేలల్లో నను - వురిమి వురిమి చూశాడు
సందకాడె వూరంతా - సద్దు మణిగి నిదరోతుంటే -
సల్లంగా ఎపుడొచ్చాడో - యిల్లు వొల్లు తడిపేశాడూ
తడిసిపోయానా రేతిరి, ఆడి జిమ్మడిపోనూ
కుదిపి సుట్టేశాడమ్మా, గాలి సచ్చినోడు-గాలి వానగాడు ॥సూర॥
సూరుకింద కాళ్ళీ సూసీ - సొరవచేసి నను చుట్టేసీ
పదును పదును సలికోరల్తో - అదిమి అదిమి కొరికేసీ
రెప రెప లాడించేడూ - దీపం దిగ మింగేశాడూ
నడి కొప్పును లేపేశాడూ - నట్టింటో కురిశెల్లాడూ
తడిసిపోయానా రేతిరి, ఆడి జిమ్మడిపోనూ
కుదిపి సుట్టేశాడమ్మ-గాలి సచ్చినోడూ-గాలి వానగాడు ॥సూర॥

సాంకేతిక నిపుణులు


కథ, మాటలు	: మోదుకూరి జాన్సన్ B. A., B. L.
పాటలు	: ఆచార్య ఆత్రేయ, సి. నారాయణరెడ్డి మోదుకూరి జాన్సన్, అప్పలాచార్య, జాలాది
నేపథ్యగానం	: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల యమ్. రమేష్, డి. రఘురామ్
సంగీతం	: కె. వి. మహదేవన్
సహాయకుడు	: పుహళేంది
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ	: లక్ష్మణగోరే
కెమెరా	: ఐ. దశరధరామయ్య
ఎడిటింగ్	: నాయని మహేశ్వరరావు
కళ	: పేకేటి రంగా
మేకప్	: పై. నారాయణరావు, గోపాల్ మాధవరావు, రామకృష్ణ
దుస్తులు	: కె. సూర్యారావు
స్టంట్	: రాఘవులు అండ్ పార్టీ
పబ్లిసిటీ డిజైన్స్	: నరసింహారావు, నిరంజన్
పబ్లిసిటీ ఇన్‌ఛార్జి	: హరనాధ్
అడ్వర్టయిజింగ్	: అన్నపూర్ణ పబ్లిసిటీస్
అవుట్‌డోర్ యూనిట్	: శారదా ఎంటర్‌ప్రైసెస్
ప్రోసెసింగ్	: సారధీ స్టూడియో లేబొరేటరీ
ప్రొడక్షన్	: పి. విజయకుమార్
అసిస్టెంట్ డైరెక్టర్స్	: సి. కృష్ణ నాగేంద్రరెడ్డి, తమ్మా రఘునాధరెడ్డి
అసోసియేట్ డైరెక్టర్	: మన్నె రాధాకృష్ణ
సహ నిర్మాతలు	: పి. కొండారెడ్డి, బి. రామసుబ్బారెడ్డి

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

శ్రీదేవి ఆర్ట్ పిక్చర్స్



కె.వి.మహదేవన్



పి.చంద్రశేఖరరెడ్డి B.A.,



పి.సుశీల



బాలసుబ్రహ్మణ్యం

అన్నపూర్ణా రిలీజ్